MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 333 | శనివారం 18 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# బంద్ ప్రశాంతం






## బీసీ రిజర్వేషన్ల పోరు..
## తెలంగాణలో నిలిచిన బస్సులు

- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బీసీల పట్టు
- 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో తెలంగాణ బంద్‌కు పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- బంద్‌కు బీఆర్ఎస్ సహా పలు పార్టీలు, సంఘాల మద్దతు
- మూతపడిన దుకాణాలు.. స్తంభించిన జనజీవనం

హైదరాబాద్

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలంగాణలో ఈరోజు బంద్ కొనసాగుతోంది. బీసీ సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ - మిగతా3లో



# రేపు ఉరుములతో కూడిన వర్షాలు



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 18):**

ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని,దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శనివారం సాయంత్రం 5 గంటలకు విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 49.7మిమీ, కృష్ణా జిల్లా ఘంటసాలలో 44.7మిమీ, తిరుపతి జిల్లాలో 27.7మిమీ వర్షపాతం నమోదైందని తెలిపారు.

# ఉద్యోగుల పట్ల సీఎం మానవతా దృక్పదంతో ఉన్నారు

## ఏపీ సచివాలయ ఉద్యోగుల సమస్యలపై మంత్రుల బృందం వెల్లడి



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 18):**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ పెండింగ్ అంశాలపై ఎపి సచివాలయం 5వ భవనంలో మంత్రుల బందం(జిఓఎం)ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈసమావేశంలో రాష్ట్ర ఆర్థిక,పౌరసరఫరాలు,వైద్య ఆరోగ్య శాఖల మంత్రులు పయ్యావుల కేశవ్,నాదెండ్ల మనోహర్,సత్యకుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల - మిగతా2లో

# అమీన్ పీర్ దర్గా మహెూత్సవాలకు సీఎం చంద్రబాబుకు అహ్వానం

## సీఎంను కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 18):**

కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహెూత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిఫుల్లా హుస్సేనీ శనివారం కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహెూత్సవాలు నవంబర్ 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహెూత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహెూత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.





# అధునాతన బోధనపై అధ్యయనం కోసం ఆస్ట్రేలియాకు మంత్రి లోకేష్

- ఈ నెల 19 నుంచి 24 వరకు అక్కడే మకాం
- సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై అక్కడ రోడ్ షో

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 18):**

యూనివర్శిటీల్లో అధునాతన బోధనపై అధ్యయనం చేసేందుకు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం తరపున ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవల మంత్రి లోకేష్ కు ఆహ్వాన లేఖను పంపారు. మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివద్ధి - మిగతా2లో

# ఇంటిని శుభ్రంగా ఉంచుకున్నట్లే ఆఫీసునూ శుభ్ర పరచాలి

## ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించిన్న ఐఅండ్‌పీఆర్ డైరెక్టర్ విశ్వనాథన్



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 18):**

మన ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సమాచార పౌర సంబంధాల శాఖ (ఐఅండ్‌పీఆర్) డైరెక్టర్ విశ్వనాథన్ తెలిపారు. పరిశుభ్రత మన జీవన విధానంలో ఒక భాగం కావాలని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర %-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలి (క్లీన్ ఎయిర్) ఇతివత్తంతో శనివారం నగరంలోని ఎన్టీఆర్ పరిపాలనా భవనంలో ఉన్న సమాచార పౌర సంబంధాల - మిగతా2లో

# బంద్ ప్రశాంతం

-మొదటిపేజీ తరువాయి

పూర్తిగా నిలిచిపోగా, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయాయి. బంద్‌లో భాగంగా బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు తెల్లవారుజామున 4 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ఎదుట బైఠాయించి నిరసనలకు దిగారు. దీంతో ఒక్క బస్సు కూడా డిపోల నుంచి బయటకు రాలేదు. రాజధాని హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్ సహా రాజేంద్రనగర్, దిల్‌సుఖ్‌నగర్, హయత్‌నగర్ వంటి ప్రధాన డిపోలన్నీ బస్సులు లేక నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. జిల్లాలు, అంతర్రాష్ట్ర సర్వీసులు కూడా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బస్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగానే బీసీలకు రిజర్వేషన్లు అమలు కాలేదని ఆరోపించారు. నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాద్, సిరిసిల్ల, మెదక్ సహా అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. నిరసనకారులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ బంద్‌కు బీఆర్ఎస్‌తో పాటు ఇతర రాజకీయ పక్షాలు, వ్యాపార, వాణిజ్య వర్గాలు కూడా పూర్తి మద్దతు ప్రకటించాయి. దీంతో రాష్ట్రంలో దుకాణాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. మొత్తం మీద బంద్ విజయవంతం కావడంతో రాష్ట్రంలో జనజీవనం స్తంభించింది.



**బంద్ ప్రశాంతం : మంత్రి పొన్నం**

తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా కుల సర్వే నిర్వహించి శాసన సభలో చట్టం చేసి గవర్నర్ దగ్గర ఆమోదం నుండి రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మార్చి 30 నుండి గవర్నర్ దగ్గరకు వెళ్ళిన బిల్లులు ఇంత వరకు ఆమోదం పొందలేదు. గ్రామ పంచాయతీ ఎన్నికలు లేక రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం నిధులు రాక ఇబ్బందులు ఉంది.అన్ని రాజకీయ పార్టీల. మద్దతు బిల్లులు పాస్ చేసుకోవడం జరిగింది.నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం,తదుపరి చర్యలు తీసుకపోవడం వల్ల అమలు జాప్యం జరుగుతుంది. న్యాయ స్థానాల్లో పోరాటాలు చేస్తాం.. హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తాం. అన్ని రకాల పోరాటాలు జరిగే సందర్భంలో. తెలంగాణ బలహీన వర్గాలు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి మాదిగ దండోరా ,మాల మహానాడు ,బీసీ సంఘాలు ఐక్య సమితిగా బంద్ కి పిలునిచ్చారు..వారికి అభినందనలు. బంద్ ప్రశాంతంగా జరుగుతుంది.రవాణా శాఖ మంత్రి గా అన్ని రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు బస్సులు కూడా బంద్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు అసౌకర్యం అయినప్పటికీ బంద్ ప్రభుత్వాల పై ప్రభావం పడడానికి ఉంటుంది. ముఖ్యంగా బండి సంజయ్,కిషన్ రెడ్డి లు ,బీజేపీ ఎంపిలంత తెలంగాణ బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు కేంద్రానికి చెప్పే ప్రయత్నాలు చేయండి. రిజర్వేషన్లు అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా బలహీన వర్గాలకు న్యాయం చేసిన రాష్ట్రంగా మీ నాయకత్వంలో ఇచ్చే ప్రయత్నం చేయండి. తెలంగాణ ప్రజల ముందు దోషిగా నిలబడే పరిస్థితి వస్తుంది. కేంద్రంలో బాధ్యత మీది..రాష్ట్రంలో మా బాధ్యత నిర్వహించాం. నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

## ఉద్యోగుల పట్ల సీఎం మానవతా దృక్పదంతో ఉన్నారు

-మొదటిపేజీ తరువాయి

ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో ప్రధానంగా ఉద్యోగులకు సంబంధించి పెండింగ్ డిఏలు సహా ఇతర అంశాలపై మంత్రుల బందం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించింది.ఈసమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి సానుకూలంగా,మానవతా దక్పదంతో ఉన్నారని స్పష్టం చేశారు.ఆర్ధికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమైనందున ఉద్యోగుల సమస్యలను తగిన రీతిలో పరిష్కరించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని స్పష్టం చేశారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన అంశాలపై గురువారం సియం ప్రత్యేకంగా మూడు గంటలపాటు మంత్రుల బందం,అధికారులుతో చర్చిచండం జరిగిందని తెలిపారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆర్థికపరైన అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సియం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. ఈసమావేశంలో సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,పిఆర్ అండ్ ఆర్డి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు, ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్,వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్,సిడిఎంఏ జి.సంపత్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ఈసమావేశంలో గుర్తింపు పొందిందిన ఉద్యోగ సంఘాల అధ్యక్షులు,కార్యదర్శులు పాల్గొన్నారు.ఎపి ఎన్జిజిఓ అధ్యక్షులు ఎ.విద్యాసాగర్,ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరి యు.మనోహర్,రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఎస్టియు సాయి శ్రీనివాస్, పిఆర్టియు ఎం.కష్టయ్య, యుటిఎఫ్ ఎన్.వెంకటేశ్వర్లు, ఎపి టిఎఫ్ జి.హదయరాజు,ఎపి గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కె.ఆర్ సూర్య నారాయణ,ఎపి ఉపాధ్యాయ సంఘం ఎస్.బాలాజి,ఎపి కోఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ టివి.ఫణిపేర్రాజు,ఎపి గవర్నమెంట్ వెహికల్ డ్రైవర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఎస్.శ్రీనివాసరావు, ఆల్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ క్లాస్ 4 ఎంప్లాయిస్ సెంట్రల్ అసోసియేషన్ ఎస్.మల్లేశ్వర రావు, ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిఎస్ఎన్ శాస్త్రి,ప్రసాద రావు, స్టేట్ గవర్నమెంట్ ఫెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఆయా సంఘాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిని శుభ్రంగా ఉంచుకున్నట్లే ఆఫీసునూ శుభ్ర పరచాలి

-మొదటిపేజీ తరువాయి

శాఖ ప్రధాన కార్యాలయంలో సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంచాలకులు మాట్లాడుతూ మన పరిసరాల పరిశుభ్రత, మనం కూర్చునే ప్రదేశంలో స్వచ్ఛతను ఉద్యోగులు విధిగా పాటించటం వల్ల రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా మారుతాయన్నారు. దీనివల్ల ఆఫీసు ఆవరణలో మంచి గాలి, వెలుతురు లో పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. పేపర్ రహిత విధానంలో కార్యాలయ కార్యకలాపాలు నిర్వహించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని దీనివల్ల పేపర్, ప్లాస్టిక్ వాడకం తగ్గించటం వల్ల పర్యావరణహితానికి తోడ్పడిన వాళ్లమౌతామన్నారు. కార్యాలయ పరిసరాల్లో వినియోగంలో లేని ఎలక్ట్రానిక్ పరికరాలను అవసరమైతే చిన్నపాటి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని సాధ్యంకాని పక్షంలో తొలగించాలన్నారు. వినియోగంలో లేని పాత కంప్యూటర్లు, ప్రింటర్లు వంటి ఈ%-%వేస్ట్ ను శాస్త్రీయ పద్దతిలో తొలగించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎవరి స్థాయిలో వారు ఆలోచన చేసి స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర వైపు పయనించాలని సంచాలకులు కేఎస్ విశ్వనాథన్ తెలియజేశారు. అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజూ కొంత సమయం కేటాయిస్తానని, మన రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ వైపుగా తీర్చిదిద్దేలా నా వంతు కృషి చేస్తానని ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు సంచాలకలు ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, చీఫ్ ఇన్ ఫర్మేషన్ ఇంజనీర్ ఓ. మధుసూధన్, డిప్యూటి డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, డీ. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎస్వీ మోహనరావు, వీరభద్రరావు, తిరుపాల్, డిప్యూటీ ఇన్ పర్మేషన్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఏఏవో నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన బోధనపై అధ్యయనం కోసం ఆస్ట్రేలియాకు మంత్రి లోకేష్

-మొదటిపేజీ తరువాయి

రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం.. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేష్ ను కోరింది. ఇందులో భాగంగా మంత్రి లోకేష్ ఈ నెల 19%-%24నడుమ ఆస్ట్రేలియాలోని వివిధ యూనివర్సిటీలను సందర్శించి అక్కడి అధునాతన విద్యావిధానాలపై అధ్యయనం చేస్తారు. దీంతోపాటు నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ విజయవంతం చేయాలని కోరుతూ రోడ్ షోల్లో పాల్గొంటారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు రాండ్విక్ లోని యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా ఆధ్వర్యాన న్యూసౌత్ వేల్స్ ఎంపీలు, బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ల సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 3 గంటలకు ఆస్ట్రేలియా స్కిల్స్ %-% ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్ తో కలిసి క్యాంపస్ ను సందర్శిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు పార్లమెంట్ హౌస్ ఆవరణలో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో నిర్వహించే సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు. 21వ తేదీన ఉదయం 8.30 గంటలకు పర్రమట్టలో సీఫుడ్స్ ఇండస్ట్రీ ఆస్ట్రేలియా నిర్వహించే సెంటర్ ఫర్ ఆస్ట్రేలియా ఇండియా రిలేషన్స్ ఆక్వా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. 11 గంటలకు వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీని సందర్శించి సీనియర్ ఎగ్జిక్యూటివ్స్, వ్యవసాయ సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. మధ్యాహ్నం 2 గంటలకు న్యూసౌత్ వేల్స్ ఇన్నొవేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంథివోంగ్, స్కిల్స్, టెరిటరీ ఎడ్యుకేషన్ మంత్రి స్టీవ్ వాన్ తో సమావేశమవుతారు. 22వ తేదీన ఉదయం 9 గంటలకు గోల్డ్ కోస్ట్ సౌత్ పోర్టులోని గ్రిఫిత్ యూనివర్సిటీని సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు బ్రిస్బేన్ లో క్వీన్స్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్టిమెంట్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 3 గంటలకు క్వీన్స్ ల్యాండ్ మంత్రితో సమావేశమవుతారు. సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్ లో అధునాతన స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై ఆర్కిటెక్ట్ లీడర్ షిప్ టీమ్ తో భేటీ అవుతారు. 23వ తేదీ ఉదయం 9.30 గంటలకు యూనివర్సిటీ ఆఫ్ మెల్ బోర్న్ ను సందర్శిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్, ఎకనమిక్ గ్రోత్ %-% జాబ్స్ మంత్రి డానీ పియర్సన్ తో సమావేశమవుతారు. సాయంత్రం 4.30 గంటలకు యర్రా వ్యాలీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వైన్ ఇండస్ట్రీని సందర్శించి, అనంతరం ట్రెజరీ వైన్స్ ఎస్టేట్ ప్రతినిధులతో సమావేశమవుతారు. 24వ తేదీన ఉదయం 9గంటలకు మెల్ బోర్న్ లో ఆస్ట్రేలియన్ ట్రేడ్ ఇన్వెస్ట్ మెంట్ కమిషన్ ఆధ్వర్యాన ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ పై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. 11.30 గంటలకు మెల్ బోర్న్ గ్రాండ్ హయత్ హెూటల్ లో ఏఐబీసీ ఆధ్వర్యాన సీఐఐ పార్టనర్ షిప్ సమ్మిట్ రోడ్ షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియా క్రికెట్ గ్రౌండ్ ను సందర్శించి స్పోర్ట్స్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాలను పరిశీలిస్తారు. 24వ తేదీ రాత్రి మెల్బోర్న్ నుంచి బయలుదేరి 25వ తేదీ రాత్రికి హైదరాబాద్ చేరుకుంటారు.

## జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైభవంగా పవిత్ర సమర్పణ

**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 18:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన శనివారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు.ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగన్యారాధన, రక్షాబంధనం, అన్నప్రాశాయానం నిర్వహించారు.

ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు.

అనంతరం ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు.సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించనున్నారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సలహా మండలి అధ్యక్షులు వేంకటేశ్వర రెడ్డి, ఏఈవో రమేష్ , టెంపుల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ కుమార్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 18:** ధర్మవరం పట్టణం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్ర గారి చేతులమీదుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు గారి జన్మదినం సందర్భంగా కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సందిరెడ్డి శ్రీనివాసులు గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు,నాగభూషణ, మల్లికార్జున,మహేష్ ప్రజాపతి, ఓం ప్రకాష్, విజయలక్ష్మి, నాగ ప్రదీప్, చెన్న ఆదినారాయణ, బండ్లపల్లి రాజా,రవికుమార్,పామిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల ప్రమాదంలో మరణించిన టిడిపి కార్యకర్తకి రూ.5లక్షల బీమా

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 18:** ధర్మవరం నియోజకవర్గం, ధర్మవరం రూరల్ మండలం పోతుకుంట బీసీ కాలనీకి చెందిన గుజ్జల ఆది నరసింహులు అనే టిడిపి కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. నరసింహులుకు టిడిపి సభ్యత్వ నమోదు ఉండటంతో... పార్టీ తరఫునుంచి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందింది. ఈ నేపథ్యంలో నరసింహులు సతీమణి లక్ష్మి గారు ఇతర కుటుంబ సభ్యులు టిడిపి కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ గారిని కలిశారు. వారు ముఖ్యమంత్రి చంద్రబాబు, గారికి,మంత్రి నారా లోకేష్ గారికి,పరిటాల శ్రీరామ్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఘనంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు


**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 18:** ధర్మవరం పట్టణం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్ర గారి చేతులమీదుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు గారి జన్మదినం సందర్భంగా కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ సందిరెడ్డి శ్రీనివాసులు గారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు,నాగభూషణ, మల్లికార్జున,మహేష్ ప్రజాపతి, ఓం ప్రకాష్, విజయలక్ష్మి, నాగ ప్రదీప్, చెన్న ఆదినారాయణ, బండ్లపల్లి రాజా,రవికుమార్,పామిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ముద్రణాలయంలో ఘనంగా ఆయుధ పూజ

**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 18:** తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం ఎదురుగా గల ముద్రణాలయంలో శనివారం ఆయుధపూజ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీవారి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ముద్రణాలయాన్ని అందంగా అలంకరించి అర్చకులు వేదమంత్రాలు పఠిస్తూ యంత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ గల డిటిపి, ఆఫ్‌సెట్, మిషన్ సెక్షన్, ఆర్టిస్టు, బైండింగ్ విభాగాల్లోని యంత్రాలకు ఆయుధపూజ చేశారు. జెఈవోవి. వీరబ్రహ్మం, ముద్రణాలయం డెప్యూటీ ఈవో విజయ్‌కుమార్, పిఆర్‌వో(ఎఫ్ఏసి) కుమారి నీలిమ, యూనియన్ నాయకులు ఎన్. శ్రీనివాసన్, వి.కె.శ్రీనివాసులు, శ్రీనివాసమూర్తి, అన్ని విభాగాలకు చెందిన సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## దీపావళి సురక్షితం కావాలి టపాసుల నిబంధనలు కఠినంగా పాటించాలి.!

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 18:** దీపావళి పండుగ సందర్భంలో ధర్మవరం నియోజకవర్గంలోని తాత్కాలిక టపాసుల అనుమతులపై భారతీయ ప్రభుత్వ చట్టాలు సుప్రీం కోర్టు ఆదేశాలు కచ్చితంగా అమలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ సాకే వినయ్ కుమార్, బోయ సాంబ తెలిపారు. అనంతరం రోజు ధర్మవరం అగ్నిమాపక శాఖాధికారి వినతిపత్రం సమర్పించారు. మాట్లాడుతూ టపాసుల అమ్మకాలు, నిల్వ పేలుడు పదార్థాల చట్టం, 1884 మరియు పేలుడు పదార్థాల నియమావళి, 2008 కింద నియంత్రించబడుతాయని వారు గుర్తు చేశారు. ప్రతిఒక్క దుకాణానికి జిల్లా యంత్రాంగం నుండి తాత్కాలిక లైసెన్స్ మరియు అగ్నిమాపక శాఖ నుండి నిరభ్యంతర పత్రం తప్పనిసరి,ప్రతి దుకాణంలో కనీసం రెండు అగ్నిమాపక యంత్రాలు, 200 లీటర్ల నీటి డ్రమ్ములు ఇసుక బకెట్లు ఉండాలి, రెండు టపాసుల దుకాణాల మధ్య కనీసం మూడు మీటర్లు దూరం నివాస ప్రాంతాల నుంచి తగిన సురక్షిత దూరం పాటించాలి, దుకాణాల పైకప్పులు మంటకాదని పదార్థాలతో మాత్రమే ఉండాలి అని తెలిపారు. 18 ఏళ్లకు లోపు బాలులను విక్రయం లేదా సేవల్లో పాల్గొనకుండా నిషేధించాలి అని తెలిపారు.



## జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వైభవంగా పవిత్ర సమర్పణ

**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 18:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన శనివారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు.ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగన్యారాధన, రక్షాబంధనం, అన్నప్రాశాయానం నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు.సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించనున్నారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఉరుసు ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**





**పోరుమామిళ్ల /కడప, అక్టోబర్,18 (అంకుశం పత్రిక):** నవంబర్ 5 నుండి 10 వ తేదీ వరకు జరుగనున్న "అమీన్ పీర్ దర్గా" ఉరుసు ఉత్సవాలను కులమతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్ నందు అమీన్ పీర్ దర్గా ఉత్సవాల నిర్వహణ ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జేసీ అదితి సింగ్, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, తదితర అధికారులు, ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్త ప్రాముఖ్యం కలిగిన అమీన్ పీర్ దర్గా ఉత్సవాలను కడప నగర ఫెస్టివల్ గా మత సామరస్యాన్ని ప్రతిబింబించేలా స్టాండర్డ్ నిబంధనలను పాటిస్తూ ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) కమిటీ సభ్యులు, జిల్లా యంత్రాంగం, అన్ని శాఖల అధికారులు దర్గా మేనేజ్మెంట్ ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఉరుసు ముందస్తు ఏర్పాట్లకు సంబంధించి వివిధ శాఖలకు జిల్లా కలెక్టర్ విధులు కేటాయించారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత ఏర్పాట్లను చూడాలన్నారు. మొబైల్ టాయిలెట్స్, సురక్షితమైన తాగునీరు, హై మాస్ లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన కూడళ్లను అందంగా విద్యుత్ లైట్లతో అలంకరించాలని సూచించారు. దర్గాను కలిపే రోడ్లను పాట్ హోల్ ఫ్రీ రోడ్స్ గా ఆర్ అండ్ బి సహకారంతో పూర్తి చేయాలన్నారు. దర్గా పరిసర ప్రాంతాలలో గార్బేజ్ ,శానిటేషన్ వెహికల్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు. పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని అన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు, అత్యంత ప్రముఖులు రానున్న నేపథ్యంలో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు, కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. ట్రాఫిక్, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భద్రతా ప్రామాణాలను పాటిస్తూ అవసరమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మోనిటరింగ్ చేయాలన్నారు. మెయిన్ రోడ్ నుంచి దర్గాకు వెళ్లే ప్రాంతాలలో భక్తులకు విఐపి లకు వివిఐపి లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ శాఖ దర్గా ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా క్రౌడ్ మేనేజ్మెంట్ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కడప ఆర్డీవోను ఆదేశించారు. ప్రజలు ఎక్కువగా గుమికూడే ప్రాంతాలలో బారికేడ్స్ పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. దర్గా నుండి అంబులెన్స్ ద్వారా హాస్పిటల్స్ వెళ్లడానికి తప్పకుండా గ్రీన్ ఛానల్ దారిని ఏర్పాటు చేయాలన్నారు. అధిక సంఖ్యలో వైద్య సిబ్బందిని, వైద్యాధికారులను నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. 108, అంబులెన్స్ తదితర వాహనాలతో పాటు అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. ఏదైనా అనుకోని సంఘటన సంభవించినప్పుడు భక్తులకు ఎమర్జెన్సీ వైద్యం అందించడానికి రిమ్స్, ప్రైవేట్ హాస్పిటల్స్ ను రెడీగా ఉంచుకోవాలన్నారు. వైద్య సహాయం అందించడానికి స్ట్రెక్చర్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఉర్సు మహోత్సవాల్లో పాల్గొనే మెడికల్ టీంలకు అత్యవసర సేవలు అందించడానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. పర్యాటక శాఖ నగరంలోని ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్, ఎయిర్పోర్ట్ ప్రాంతాలలో పెద్ద దర్గా, ఇతర దేవాలయాల టెంపుల్ టూరిజం క్యాంపెయిన్ చేపట్టాలని పర్యాటక అధికారులకు సూచించారు. ఏపీఎస్ఆర్టీసీ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రధాన ప్రాంతాలైన ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ వంటి ప్రాంతాల నుంచి అమీన్ పీర్ పెద్ద దర్గా ప్రాంతానికి షటిల్, బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర రాయలసీమ జిల్లాలు హైదరాబాద్ విజయవాడ వంటి ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. పెద్ద దర్గా ఉరుసు మహోత్సవంలో విద్యుత్ శాఖ కీలకపాత్ర పోషించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పవర్ మేనేజ్మెంట్ చేయాలన్నారు. షార్ట్ సర్క్యూట్లు సంభవించకుండా విద్యుత్ శాఖ అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. సమాచార శాఖ అమీన్ పీర్ పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలను అత్యంత ప్రాచుర్యం వచ్చే విధంగా భక్తుల్లో అవగాహన పెంచే విధంగా అడ్వర్టైజంట్ క్యాంపెయిన్లు నిర్వహించాలన్నారు. అగ్నిమాపక శాఖ పెద్ద దర్గా ఉరుసు ప్రాంతాలలో ఎలాంటి ఫైర్ యాక్సిడెంట్లు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. విద్యాశాఖ అమీన్ పీర్ దర్గా ప్రధాన ఉరుసు మహోత్సవం రోజు అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జిల్లా మైనారిటీ ఆఫీసర్ ఇదయతుల్లా, అడిషనల్ ఎస్పీ ప్రకాష్ బాబు, జిల్లా సమాచార శాఖ అధికారి పద్మజ,ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్.ఈ.రమణ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నాగరాజు, జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు, కడప మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాకేష్ ఇతర జిల్లా అధికారులు దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జ్యోతుల మహోత్సవంలో పాల్గొన్న పరిటాల సునీత







**– పోలేపల్లి చెరువు, పంట పొలాలను పరిశీలించిన సునీత**

**– టిడిపి నాయకులకు పరామర్శ... పలువురితో ఆత్మీయ కలయిక**

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 18:** రాప్తాడు నియోజకవర్గంలోనిరామగిరి మండలం పోలేపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామగిరి మండలం పర్యటనలో భాగంగా ఆమె ముందుగా పోలేపల్లి గ్రామానికి వెళ్లారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తోన్న ఆహారం, సదుపాయాల గురించి ఆరా తీశారు. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు ఉండకూడదన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన వాల్మీకి మహర్షి జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్నారు. మహిళలతో కలిసి జ్యోతుల ప్రదర్శనలో పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళులర్పించారు. వాల్మీకి మహర్షి కేవలం ఒక కులానికి చెందిన వారు కాదని.. ఆయన సమాజానికి ఒక దిక్సూచి లాంటి వారన్నారు. వాల్మీకి బోయలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. ఆ తర్వాత పోలేపల్లి గ్రామానికి చెందిన పోతుల కిష్టప్ప అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లారు. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అన్ని రకాల వైద్య సేవలు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం పోలేపల్లి గ్రామ సమీపంలోని పంట పొలాలను, హంద్రీనీవా జలాలతో నిండిన పోలేపల్లి సాగునీటి చెరువును పరిశీలించారు. ప్రస్తుతం గ్రామంలో ఏ పంటలు సాగు చేస్తున్నారు.... వాటి పరిస్థితి ఏంటి అన్నది ఆరా తీశారు. హంద్రీ – నీవా కాలువ ద్వారా వీలున్న అన్ని చెరువులకు నీరు అందిస్తున్నామని.. అయితే నీటిని మాత్రం ఎవరూ వృధా చేయవద్దన్నారు. రామగిరి మండలంలో మరిన్ని చెరువులకు రానున్న రోజుల్లో హంద్రీనీవా నీటిని అందిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు...

# అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు...


**– సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్**


**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 18:** ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై చట్టపరంగా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీఎస్ సతీష్ కుమార్ తెలిపారు. టపాసుల విక్రయాలు జరిగే ప్రాంతాలలో పలు జాగ్రత్తలు, సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ గారు పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు తెలియజేయాలన్నారు. చట్టం సూచించిన నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. కేటాయించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాసుల విక్రయాలు చేయాలన్నారు.నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా , అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామాగ్రి కలిగి ఉన్నా, తయారుచేసినా లేదా అనధికార ప్రదేశాలలో నిల్వ ఉంచినా , విక్రయాలు జరిపినా అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. టపాసుల దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేసి దీపావళి పండుగ సజావుగా నిర్వహించేవిధంగా చూసుకోవాలన్నారు. దీపావళి పర్వదినం రోజున జిల్లాప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ – 112 లేదా డయల్ 100 కి గాని లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు గాని సమాచారం ఇవ్వాలని ఎస్పీ గారు సూచించారు.

## వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారికి పవిత్ర సమర్పణ





**అంకుశం న్యూస్ తిరుపతి అక్టోబర్ 18:** శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రెండో రోజైన శనివారం పవిత్రోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి పవిత్ర సమర్పణ చేశారు.ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, తోమాల సేవ, కొలువు, పంచాంగశ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణమండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. ఇందులో భాగంగా పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అన్నప్రానాయానం నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా జరిగింది. ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం మధ్యాహ్నం 12 నుండి 1 గంట వరకు ఆలయంలోని మూలవర్లకు, ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ చేశారు.సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించనున్నారు. రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు యాగశాల వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, సూపరింటెండెంట్ రమేష్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పీజీ వైద్య విద్యలో కొత్తగా 106 సీట్లు

**– పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 46, కొత్త వాటిల్లో 60 సీట్లు**

**– మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి**




**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 18):** ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ వైద్య విద్యలో సీట్లు భారీగా పెరిగాయి. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాల్టీ కోర్సుల్లో ప్రస్తుతం ఉన్న వాటి కంటే అదనంగా 106 సీట్ల (బ్రాడ్ స్పెషాల్టీ కోర్సులు) భర్తీకి జాతీయ వైద్య కమిషన్ ఆమోదం తెలిపిందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇందులో 5 వైద్య కళాశాలల్లో కొత్తగా వచ్చిన సీట్లు 60 వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం పీజీ వైద్య విద్యలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 1,763 బ్రాడ్ స్పెషాల్టీ, 4 డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయి. కిందటేడాది చివర్లో కూటమి ప్రభుత్వం పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరుకు అనుమతి కోరుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసి) కి కళాశాలల వారీగా దరఖాస్తు చేసింది. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి 106 సీట్లు కొత్తగా వచ్చాయి. మొత్తమ్మీద జనరల్ మెడిసిన్ కోర్సులో 20, గైనిక్లో 20, పీడియాట్రిక్%–%26, ఎనస్థీషియా%–%12, రేడియాలజీలో 4, ఇతర విభాగాల్లో మరికొన్ని సీట్లు ఎన్ఎంసి మంజూరు చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలకు పీజీ సీట్లు తొలిసారిగా వచ్చాయి. మచిలీపట్నం కళాశాలలో 12, నంద్యాల%–%16, రాజమహేంద్రవరం%–%16, విజయనగరం%–%12, ఏలూరు వైద్య కళాశాలలో నాలుగు చొప్పున సీట్లు కొత్తగా ఎన్ఎంసి కేటాయించిందన్నారు. పాత కళాశాలల్లోని గుంటూరు మెడికల్ కళాశాలలో రేడియోలజీ 4, ఆంధ్ర మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్ లో 4 చొప్పున సీట్లు వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు 15, కడప 7, కర్నూల్ %–%4, శ్రీకాకుళం కళాశాలకు 8 చొప్పున సీట్లు అదనంగా వచ్చాయి. తిరుపతి స్విమ్స్ మరో 13 పీజీ వైద్య విద్యలో సీట్లకు ఎన్ఎంసీ ఆమోదం తెలిపింది. ఎనస్తీషియా, ఈఎన్టీ, గైనిక్, ఆర్తో, ఆప్తమాలజీ, పీడియాట్రిక్స్ కోర్సుల్లో ఈ సీట్లు ఉన్నాయని మంత్రి వెల్లడించారు.

## తిరుమలదర్శనం, ఆర్జిత సేవలు, వసతిపై దళారులను నమ్మి మోసపోకండి

**భక్తులకు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు వినతి**

**అంకుశం న్యూస్ తిరుమల అక్టోబర్ 18:** కలియుగ దైవం శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి కోసం దళారులను నమ్మి మోసపోవద్దని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు శనివారం భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవలి కాలంలో కొందరు దళారులు, మధ్యవర్తులు శ్రీవారి దర్శనం పేరుతో భక్తులను పలు మార్గాల ద్వారా మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా టిటిడిలోను, ప్రభావిత స్థానాల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులమని కొందరు మాయమాటలతో మెరుగైన శ్రీవారి బ్రేక్ దర్శనం, ఆర్జిత సేవలు, వసతి కల్పిస్తామని ప్రలోభ పెడుతున్నట్లు భక్తుల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి. ఇలాంటి నకిలీ వ్యక్తులు భక్తుల నుండి భారీ మొత్తాలు వసూలు చేసి మోసం చేస్తున్నట్లు అనేక ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే భక్తులను మోసం చేస్తున్న దళారులను టిటిడి గుర్తించి సదరు దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందువలన నా మనవి ఏమనగా భక్తులందరూ శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి లాంటి టిటిడి సేవలకు సంబంధించి https://ttdevasthanams.ap.gov.in , ttdevasthanams మొబైల్ యాప్ ద్వారా ఆన్ లైన్ లో తమ ఆధార్ కార్డు ఆధారంగా బుక్ చేసుకోవాలని కోరారు. టిటిడి సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 155257 ను సంప్రదించాలన్నారు. దళారులపై అనుమానం వస్తే టిటిడి విజిలెన్స్ అధికారులు 0877–2263828 సదరు ఫోన్ నెంబర్ లో నిరంతరం అందుబాటులో ఉంటారని, ఫిర్యాదు చేయాలని సూచించారు. మనమందరం కలిసి తిరుమల పవిత్రతను, భద్రతను కాపాడుకుందామని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు పిలుపునిచ్చారు.

## కూటమి పాలనలో అన్ని వర్గాలకూ కష్టాలే

**–జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షులు చెల్లుబోయిన**

**వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా సంతకాల సేకరణ**





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 18:** కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలూ కష్టాలు పడుతున్నారని వైయస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు.అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో మాజీ శాసనసభ్యులు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచితో పాటు కూటమి ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం దోచుకోవడానికి, దాచుకోవడానికే పనిచేస్తుందన్నారు. గూగుల్ సంస్థకు రూ.20 వేల కోట్లకు పైగా రాయితీలు ఇచ్చిన చంద్రబాబు.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు కేవలం రూ.5 వేల కోట్లు కేటాయించలేక ప్రైవేటుపరం చేస్తున్నారని దుయ్యబట్టారు. దానివల్ల పేదలకు వైద్య విద్య దూరమవుతుందని, భవిష్యత్తులో ప్రజారోగ్యానికి భరోసా ఉండదన్నారు. చంద్రబాబు సకాలంలో బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతోందని, కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటుందని వేణు విమర్శించారు. రూ.99 విలువైన క్వార్టర్ మద్యాన్ని రూ.130కు విక్రయిస్తూ పేదలను దోచుకుంటున్నారన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటకరణను అడ్డుకో వడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. సంతకాలు సేకరించిన తర్వాత వాటిని గవర్నర్ కి సమర్పిస్తామన్నారు. అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దోపిడీకి రాష్ట్రంలో వైద్యం, విద్యతో పాటు అన్ని రంగాలూ కుదేలు అయ్యాయన్నారు. మెడికల్ కళాశాల లను ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనను తిప్పికొట్టాలన్నారు.
ఈ సందర్భంగా సబ్బెళ్ళ కృష్ణారెడ్డి (అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్సీపీ అధికార ప్రతినిధి), సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు)(అనపర్తి మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్) ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుడాల ధనలక్ష్మి వెంకట్రావు(సర్పంచ్), సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి(జడ్పీటీసీ) సత్తి సూరారెడ్డి (ఉప సర్పంచ్), సత్తి కనకా రెడ్డి (ఎంపీటీసీ సభ్యులు), సత్తి వెంకటరెడ్డి, మండ స్వామిచంద్రారెడ్డి (చందు) (గ్రామ శాఖ అధ్యక్షులు), మేడపాటి గంగిరెడ్డి (మాజీ సర్పంచ్), సత్తి అమ్మిరెడ్డి (దొరబాబు), సత్తి రామారెడ్డి(జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత), తమలంపూడి ఆదిరెడ్డి, గుడాల మాచరరావు, పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్సీపీ శ్రేణులు పాల్గొన్నారు.